

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 289 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 16, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# పతాక స్థాయిలో.. ఫీజుల లొల్లి !

తెగించి కొట్లాడుతున్న విద్యార్థులు

పేదవిద్యార్థులను తీవ్రంగా మోసం చేస్తున్న ప్రభుత్వం

ఫీజుల బకాయిల చెల్లింపులో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తుంది

పెద విద్యార్థులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన లేదా

రాష్ట్ర విద్యాశాఖ బడ్జెట్లో కేటాయించిన సొమ్ము ఏం చేస్తున్నారు

విద్యార్థులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు

రోడ్ల పైనకెక్కి చెలరేగి పోట్లాడుతున్న విద్యార్థి సంఘాలు

ఫీజులు చెల్లించాల్సిన ప్రభుత్వం చర్చలు పెట్టుడు ఏంది

విద్యార్థుల ఫీజులు విద్యార్థులకు చెల్లించడానికి ప్రభుత్వానికి జరిగిన నష్టమేంటి

కావాలని వేధిస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడుతున్న విద్యార్థులు


అంతా దగా అంతా మోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఇంకెంతకాలం

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రభుత్వాల పట్టింపు పరాకాష్టకు చేరి పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజుల బకాయిలను అదిమిపడుతూ ఆవేదనకు గురిచేస్తుండడం తీవ్రంగా ఖండిస్తున్నామని డాక్టర్ బరిగెల శివ అన్నారు.అట్టడుగుతున్న తెలంగాణ పట్టింపు లేని ప్రభుత్వం అన్నట్లుగా విద్యార్థి సంఘాలు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తూ విద్యాసంస్థల బందుకు సంపూర్తిగా సహకరిస్తూ పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజుల బకాయిలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటాలకు జై భీమ్ సంస్థ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు.ప్రభుత్వం దగ్గర ఖజానా లేకుంటే పేద విద్యార్థులు కడుతున్న వేల కోట్ల రూపాయల ఫీజులు ఎటు పోతున్నాయని ప్రశ్నించారు.ప్రతి విశ్వవిద్యాలయాల పరిధిలో వందల వేల సంఖ్యలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు కొనసాగుతున్నప్పుడు ప్రతి సంవత్సరం అప్లికేషన్ రిజిస్ట్రేషన్ రీన్యువల్ ఫీజులను 15 సంవత్సరాలుగా అలాగే కొనసాగిస్తూ వాటి రుసుములను మాత్రం పెంచకుండా ప్రైవేట్ కళాశాల వద్ద అప్లికేషన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ అనుమతుల రూపంలో లెక్కలేనంత అవినీతి సొమ్మును సంపాదిస్తూ ఉత్త పుఖ్యానికి అనుమతులు చెల్లిస్తూ పేద విద్యార్థులు చదువుతున్న కోర్సుల ఫీజులను మాత్రం లెక్కలేనంతగా పెంచేసిన విద్యాసంస్థలు ఒకవైపు దోపిడీకి పాల్పడుతుంటే మూడు సంవత్సరాలుగా విద్యార్థులు చదువుకుంటున్న కోర్సులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేని గత.... నేటి... ప్రభుత్వాలు సుమారుగా 12 వేల కోట్లు విద్యార్థుల ఫీజులను చెల్లించకుండా కాలయాపన చేస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తూ ధర్నాలు రాస్త రోగోలు నిరసనలు తెలుపుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతను కనపరుస్తున్నారన్నారు.ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు లెక్కలేనంతగా పెరిగిపోవడంతో విద్యా వ్యవస్థ అతలాకుతలమైపోతుందన్నారు.గత ప్రభుత్వం ఏడు విశ్వవిద్యాలయాలకు అనుమతులు మంజూరు చేయగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు మంజూరు చేస్తూ విద్యాభివృద్ధిని కంటుపడేస్తుందని విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.గతంలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం అనైతికంగా అనధికారికంగా అనుమతులు ఇచ్చిన ప్రైవేట్ విద్యా సంస్థల అనుమతులను రద్దు పరుస్తామని స్పష్టంగా వెల్లడించి ప్రభుత్వం రాగానే విద్యాశాఖ మంత్రిగా తనే కొనసాగుతూ గతంలో కొనసాగుతున్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన ఇంకొన్ని విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థను భ్రష్టు

- మిగతా 2లో..



- మిగతా 2లో..



## నాలాల్లో పడి గల్లంతైన వారికోసం గాలింపు

అఫ్జల్‌సాగర్, వినోభా కాలనీలో పర్యటించిన హైడ్రా కమిషనర్

నాలాలపైన ప్రధాన ఆటంకాలను తొలగించేందుకు చర్యలు

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

నాలాల్లో పడి ఆదివారం గల్లంతైన ముగ్గురి ఆచూకీ కోసం హైడ్రా ముమ్మరంగా గాలిస్తోంది. క్యాచ్‌పిట్లన్ని చోట్ల వెతుకుతోంది. ఆసిఫ్‌నగర్లోని అఫ్జల్ సాగర్ నాలాతో పాటు.. ముషీరాబాద్‌లోని వినోభానగర్ నాలా పరిసరాల్లో గాలింపు చర్యలను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో సోమవారం ఉదయం పరిశీలించారు. ప్రతి క్యాచ్‌పిట్‌ను తెరిచి చూసిన తర్వాత వెంటనే వాటిని మూసి వేయాలని హైడ్రా సిబ్బందిని ఆదేశించారు. గాలింపు చర్యలను మిగతా

- మిగతా 2లో..

## ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలి

అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



3

## జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్

రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్

రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్



7

## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

వక్ఫ్ (సవరణ) చట్టం-2025 లో కీలక నిబంధనను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్ల పాటు ఇస్లాంను ఆచరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు తయారు చేసే వరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్ చట్టం-2025 పై స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్నిసెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసీహ్ లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# పతాక స్థాయిలో ఫీజుల లొల్లి

మొదటి పేజీ తరువాయి

పట్టిస్తున్నాయన్నారు.ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు మేమేం తక్కువ కాదంటూ ఇంచుమించు విద్యార్థులను ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ కళాశాలకు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు సమానంగా ఫీజులు వసూలు చేస్తున్న తీరు అధికార దోపిడీకి పాల్పడుతున్నట్లుగా ఉందన్నారు.అట్టడుకుతున్న తెలంగాణలో పట్టింపు లేని ప్రభుత్వం పేద విద్యార్థుల ఫీజులను చెల్లిస్తుందా లేదా తేల్చాల్సి ఉందన్నారు.తెలంగాణలో ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని అలాంటి రాజకీయాలతో కాలం గడుపుతుండడం ప్రభుత్వానికి తగదన్నారు.విద్యార్థుల ఓట్లు లాక్కొని ఒడ్డెక్కిన ప్రభుత్వం విద్యార్థులు చదువుకుంటున్న చదువులపై చిన్నచూపు చూస్తూ చలాయిస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యాసంస్థల బందుకు ప్రభుత్వం చర్చలు జరపడం విఫలం అవడం అంతా సర్వసాధారణంగానే సాగిపోతుందన్నారు.ఫీజులు చెల్లించాల్సిన ప్రభుత్వం చర్చలు జరపడం అనైతికంగా ఉందన్నారు.వేల కోట్ల రూపాయలు ఫీజుల బకాయిలు అయ్యేవరకు ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం పేద విద్యార్థులపై కనీసపు ప్రేమ చూపించన విధంగా ఉందన్నారు.పేద విద్యార్థుల పట్ల పట్టింపు లేకుండా రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.అవసరం ఉన్నంత సేపు తెగ నటించి అవసరం తీరగానే జాడిచ్చితంతున్నట్లుగా విద్యార్థులు ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఎటుకెళ్లి ఇబ్బందులు ఎదుర్కొనేది మాత్రం పేద విద్యార్థులేనంటూ పేద విద్యార్థుల జీవితాలను బలిగోనడమే ప్రభుత్వాల అలసత్వమా అంటూ నిలదీశారు.విద్యా బలోపేతం అంటే విద్యార్థులను బలికోవడమేనా అంటూ ప్రభుత్వాన్ని సూటిగా అడిగారు.ఏసీ హాల్లో పరిపాలన చేస్తూ ఎంజాయ్ కి మరిగిన చాలా విశ్వవిద్యాలయాలఅధికారులరా విద్యార్థుల జీవితాలతో ఎంత కాలం చెలగాటలాడుతారంటూ తీవ్రంగా హెచ్చరించారు.ప్రైవేట్ విద్యా సంస్థలైన ప్రభుత్వ విద్యా సంస్థలైన విద్యార్థుల సమస్యల పట్ల సరియైన రీతిలో స్పందించడం లేదని వేల సంఖ్యలో జై భీమ్ సంస్థ కార్యాలయానికి విద్యార్థుల నుండి వినతులు వస్తున్నాయని అధికారుల తీరు అధికారుల ప్రవర్తన మారకపోతే జై భీమ్ సంస్థ కచ్చితంగా నిలదీస్తుందని మర్చిపోవద్దన్నారు. ఏ ప్రభుత్వానికైనా అధికారులు సరియైన రీతిలో పనిచేస్తే మంచి పేరు వస్తుంది గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులే కావాలని ప్రభుత్వానికి చెడు పేరు తెచ్చే విధంగా తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారన్నారన్నారు.పనికిమాలిన అధికారులంతా ఏకమై విద్యార్థులపై మొండి వైఖరి ప్రదర్శిస్తుండడంతో విద్యార్థుల సమస్యల పరిష్కారాలను మరగబెడుతూ మభ్యపెడుతూ పూటకు లెక్కలేనన్ని అబద్ధాలాడుతూ విద్యార్థుల జీవితాలను శాసిస్తుండడంతో అట్టి ప్రభావం పూర్తిగా ప్రభుత్వంపై పడుతుందన్నారు.ప్రధానంగా విద్యాశాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఉండడంతో అధికారులు ఆ కాస్త భయపడుతున్నారని లేదంటే రాష్ట్ర విద్యాశాఖ దోపిడీకి తిరిగే లేకుండా పోయేదన్నారు.విద్యార్థులు చెల్లిస్తున్న వేల కోట్ల రూపాయల ఫీజులు ఎటుపోతున్నాయో విద్యాసంస్థలు నడుపుతున్న అధికారులు విశ్వవిద్యాలయ అధికారులు ప్రభుత్వ పెద్దలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆడిట్లను ఆన్లైన్ చేసుకుంటూ దొంగబిళ్ళ రూపంలో లెక్కలేనంత దోపిడీకి పాల్పడుతున్న అధికారులంతా పవిత్రులుగా పత్తిత్తులుగా నిజాయితీపరులుగా చలామణి అవుతుండడమే కాకుండా ఇంచుమించు రాజకీయ నాయకుల కన్నా ఎక్కువ పలుకుబడి సంపాదించుకుంటున్నారన్నారు.ప్రభుత్వంచే కమిటీలు వేయించాలనే దురాలోచన విద్యా శాఖ మంత్రికి ఎవరు సూచిస్తున్నారో తెలియదు కానీ కాలయాపన చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం సాధించేది ఏందో తెలంగాణ విద్యార్థి మేధావులకు తెలియజేయాలన్నారు.ప్రభుత్వం ముందు చూపు ఇదేనా అంటూ ఇలాగే విద్యార్థులను వేధిస్తారా అని అడిగారు. విద్యా కమిషన్ చైర్మన్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదో తెలంగాణ విద్యార్థి మేధావులకు సమాధానం చెప్పాలన్నారు.అధికార పదవులు రాగానే విద్యార్థులను పక్కనపెట్టి ప్రభుత్వాన్ని జోకడం కాకుండా సరైన సమయంలో విద్యార్థులను ఆదుకునే విధంగా మేధావితనాన్ని ప్రదర్శించి నిజాయితీగా అధికారిక హోదాలో కొనసాగాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డికి పనికిమాలిన సలహాలు చేస్తున్నది ఎవరంటూ గట్టిగా అడిగారు.విద్యార్థుల భవిష్యత్తుపై నామమాత్రంగా మాట్లాడలేని అధికారులు నాయకులు దేనికోసం పదవులలో కొనసాగుతున్నారో మనస్సాక్షి మీద ప్రమాణం చేసి చెప్పుకోవాలన్నారు.విద్యార్థులు నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని సంగతిని ప్రభుత్వం ఇంకెప్పుడు పసిగడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025 సంవత్సరానికి గాను 23 వేల కోట్ల రూపాయల రాష్ట్ర విద్యా బడ్జెట్ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం సొమ్మును ఎటువైపు ఖర్చు పెడుతుందో విద్యార్థులకు తెలియజేయాలన్నారు.

విశ్వవిద్యాలయాలు ప్రైవేట్ విద్యా సంస్థల కన్నా అధ్వానంగా ఫీజులు వసూలు చేయడం.అక్రమంగా ఫీజుల వసూళ్లకు పాల్పడుతుండడం గమనిస్తుంటే పనికిమాలిన అధికారులను అధికార హోదాలను కూర్చోబెట్టి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నట్లుగా ఉందన్నారు.విద్యాశాఖ నాశనానికి అవినీతే ప్రధాన కారణం అన్నారు దోచుకునేటోడు దోచుకుంటూనే ఉన్నాడు బాధపడే విద్యార్థులు బాధపడుతూనే ఉన్నారన్నారు.ఇంతటి దగా మోసాన్ని తెలంగాణ విద్యార్థులు ఎలా అధిగమిస్తారో ప్రభుత్వమే పరిష్కారం మార్గాన్ని చూపించాలన్నారు.కావాలని వేధిస్తే ప్రభుత్వానికి ఎలా తగిన బుద్ధి చెప్పాలో విద్యార్థి మేధావులకు అధికారుల కన్నా రాజకీయ నాయకుల కన్నా ప్రజాప్రతినిధుల కన్నా ఎక్కువ తెలుసన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్య మండలి శాఖలో ఒకరిద్దరూ అధికార మేధావులు ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలు ఆమాత్రం భయపడుతున్నాయని లేదంటే భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విద్యా ఫీజుల దోపిడీ జరిగేదన్నారు.అధికారులను రహస్యంగా లొంగ తీసుకొని సంచుల ముటాలు సంపాదిస్తున్న రాజకీయ నాయకులను ప్రభుత్వం తక్షణమే పసిగట్టాలన్నారు.విద్యా దోపిడీ ఒక మోసమైతే విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడం మరో మోసం కాగా విద్యార్థులకు కల్పించాల్సిన విద్యా హక్కులను క్రమక్రమేన సమూలంగా నాశనం చేస్తున్న అధికారుల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నుండి డిపిఆర్ నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వం 12 విశ్వవిద్యాలయాల నుండి అభివృద్ధికి చెందిన డిపిఆర్ ఎందుకు తెప్పించుకోవడంలేదని ప్రశ్నించారు.విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు రవ్వంత మేలు చేయాలేని అధికారులను తక్షణమే తొలగిస్తూ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోకపోతే విశ్వవిద్యాలయాల విద్యా ప్రమాణాలతో పాటు విశ్వవిద్యాలయాల ఉనికి పూర్తిగా సమూలంగా నశించిపోతుందన్నారు.ప్రభుత్వ అధికారిక వాహనాల్లో తిరుగుతూ విద్యార్థులకు న్యాయం చేయాల్సిన అధికారులు వేలసార్లు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ విద్యార్థులను పిచ్చివాళ్లను చేస్తూ తమాషాలు ఆడుతున్నారన్నారు.మొద్దు బారిన అధికారులకు ఎంత చెప్పినా పట్టింపు లేకుండా పోతుండడంతో విద్యార్థుల కసి అట్టి వ్యతిరేకత నేరుగా విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డిపై చూపిస్తున్నారన్నారు.తక్షణమే ఫీజులు చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

**చెత్త మాటలు ఉత్తమూటలు త్వరలో.......**

# నాలాల్లో పడి గల్లంతైన వారికోసం గాలింపు





శాఖలతో కలిసి ముమ్మరం చేయాలని సూచించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కూడా అఫ్జల్ సాగర్ పాంత్రంలో కమిషనర్‌తో పాటు గాలింపు చర్యలను పరిశీలించారు. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ కురిసిన భారీ వర్షానికి ఆసిఫ్‌నగర్‌లోని అఫ్జల్ సాగర్ నాలాలో అక్కడే నివాసం ఉంటున్న మామ, అల్లుడు అర్జున్ (26), రాము (25)తో పాటు.. ముషీరాబాద్‌లోని వినోభానగర్ నాలాలో దినేష్ అలియాస్ సన్నీ (26) గల్లంతైన విషయం విధితమే. సోమవారం కూడా గాలింపును హైడ్రా ముమ్మరం చేసింది.

**నాలా ఆక్రమణలే ప్రమాదాలకు కారణం..**

నాలాల ఆక్రమణలే ప్రమాదాలకు కారణమని గాలింపు చర్యలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ చెప్పారు. నాలాలను ఆక్రమించి నిర్మించడమే కాకుండా.. వాటి ప్రవాహాన్ని అశాస్త్రీయంగా దారి మళ్లించడంతో వరద సాఫీగా సాగడంలేదన్నారు. వరద ప్రవాహానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న ఒకటి రెండు కట్టడాలనే తొలగిస్తామని.. మిగతా వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని కమిషనర్ స్పష్టం చేశారు. నాలాల చెంతన పేదలే ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని.. తప్పనిసరై కూల్చి వేయాల్సి వస్తే వారికి ప్రత్యామ్నాయం ప్రభుత్వం చూస్తుందన్నారు. మిగతావారెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఆ సింపతీ ఉందని.. హైడ్రా కూడా అదే తీరుతో పని చేస్తున్నదని చెప్పారు.

**ప్రతి ఏటా ఇదే సమస్య..**

ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులతో పాటు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ తెలిపారు. ఈ సమస్య మూలాలకు వెళ్లి పరిష్కరించాల్సినవసరం ఉందని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ అన్నారు. జీ.హెచ్.ఎం.సీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలతో కలిసి అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్తామని.. పెదల నివాసాలు పెద్దమొత్తంలో ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. భారీ వర్షం పడితే అమీర్‌పేట పరిసరాలు నీట మునిగేవని.. అక్కడ అండర్‌గ్రౌండ్ లో పూడుకుపోయిన నాలాలను తెరవడంతో సమస్య పరిష్కారం అయ్యిందన్నారు. 25 లారీల పూడికను ఒకే చోట తీసినట్టు చెప్పారు. ఈ వర్షాకాలంలో ఇప్పటి వరకూ 2200 ల లారీల పూడికను తొలగించామని.. ఇది నిరంతరంగా సాగుతోందని.. నగరవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు. హైడ్రా కార్యకలాపాలను పరిశీలిస్తున్న పొరుగు రాష్ట్రాల వారు అక్కడ కూడా ఇలాంటి వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు వార్తలు రావడం గమనించాలన్నారు.

# పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి: జగదీశ్ రెడ్డి

**శాసనసభ అదనపు కార్యదర్శిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్**

**మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ సభాపతికి విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ ప్రాంగణానికి వెళ్లి శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్ రెడ్డిని కలిశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని శాసనసభ అదనపు కార్యదర్శికి తెలియజేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు తమకు తెలియజేశారని, వారి వివరణపై బీఆర్ఎస్ పార్టీ నిర్ణయాన్ని తెలియజేయడానికి మూడు రోజులు గడువు ఇచ్చారని జగదీశ్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# కే.యూ లో నాన్ బోర్డర్స్ పై ఉదాసిన వైఖరి వద్దు"

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**






**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

విశ్వవిద్యాలయ కమిటీ హాల్ లో ప్రిన్సిపాల్ లు, విభాగ అధిపతులు, హాస్టల్ డైరెక్టర్ లు, అదనపు డైరెక్టర్ లు, జాయింట్ డైరెక్టర్ లు తో నిర్వహించిన సమావేశం లో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోని మాట్లాడారు, సెప్టెంబర్ 17 వ తేది సాయంత్రం లోపు యూనివర్సిటీ లో ఉన్న నాన్ బోర్డర్ లు హాస్టల్ రూమ్ లు ఖాళి చేయాలనీ తెలుపుతూ సర్క్యులర్ విడుదల చేశారు, గడువు తేది లోపు ఖాళి చేయవని వారి పై, నిబంధనల మేరకు, చట్టరీత్యా యూనివర్సిటీ గాని, పోలీస్ అధికారులు గాని తీసుకొను చర్యలకు బాధ్యత వహించవలసి ఉంటుంది అని స్పష్టం చేసారు, ప్రిన్సిపాల్ లు, సీనియర్ ఆచార్యులు, జాయింట్ డైరెక్టర్ లతో ఉన్నత స్థాయి కమిటీ వేసి ఎప్పట్టి కప్పుడు సమీక్షించాలి అని నిర్ణయం తీసుకున్నారు, అదేవిధంగా సమయానుకూలంగా, నియమిత కాలం లో విభాగ అధిపతులు, ప్రిన్సిపాల్ లు, సంబందిత అధికారులు రాత్రి వేళలలో వసతి గృహాలలో బస చేసేవిధంగా చర్యలు తీసుకుంటారని రిజిస్ట్రార్ వెల్లడించారు, ఈ కార్యక్రమం లో గత రెండు రోజులగా విశ్వవిద్యాలయం లో జరుగుతున్నా పరిణామాలు చర్చించారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీ.ఈ.ఓ**




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డిఓలు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలి

**అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర మంతా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభాగాలకు సంబంధించి ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న చ%హజుణ% లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్‌బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలో అన్ని ఎల్ఈడీ లైట్లను హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ నివేదించింది. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని చెప్పారు. కొత్తగా ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించాలని చెప్పారు. ఎల్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్‌ల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందున, సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డితో పాటు పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు, జీహెచ్ ఎంసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చిన్న కార్ల ధరలు భారీగా తగ్గించిన మారుతి

**రూ.3.87 లక్షలకే ఆల్టో కారు!**

**మారుతీ సుజుకీ పాపులర్ కార్ల ధరలు భారీగా తగ్గింపు**
**జీఎస్టీ 2.0 సంస్కరణల నేపథ్యంలో కొత్త రేట్ల ప్రకటన**
**స్విఫ్ట్ మోడల్‌పై గరిష్ఠంగా రూ. 1.06 లక్షల వరకు డిస్కౌంట్**
**ఆల్టో, వ్యాగనార్, సెలెరియో మోడళ్లపైనా భారీ ఆఫర్లు**
**సెప్టెంబర్ 22 నుంచి దేశవ్యాప్తంగా కొత్త ధరలు అమల్లోకి**
**మధ్య తరగతికి మరింత అందుబాటులోకి మారుతీ కార్లు**

**ఢిల్లీ, సెప్టెంబర్ 15 (కొత్తస్వరం) :**

పండగ సీజన్‌కు ముందు కొత్త కారు కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అదిరిపోయే శుభవార్త అందించింది. జీఎస్టీ 2.0 సంస్కరణల అమలు నేపథ్యంలో తన పాపులర్ మోడళ్ల ధరలను భారీగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా, దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన స్విఫ్ట్ హ్యాచ్‌బ్యాక్‌పై ఏకంగా లక్ష రూపాయలకు పైగా తగ్గింపును అందిస్తుండటం విశేషం. ఈ కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో మధ్య తరగతి కుటుంబాలకు కార్లు మరింత అందుబాటులోకి రానున్నాయి. మారుతీ సుజుకీ విడుదల చేసిన వివరాల ప్రకారం, యూత్ ఫేవరెట్ అయిన స్విఫ్ట్ మోడల్‌పై గరిష్ఠంగా రూ. 1.06 లక్షల వరకు భారీ తగ్గింపు లభించనుంది. దీని ఎంట్రీ-లెవల్ వేరియంట్‌పై కూడా రూ. 55,000 వరకు ధర తగ్గనుంది. ఈ తగ్గింపుల తర్వాత స్విఫ్ట్ కారు ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధర రూ. 5.94 లక్షలుగా ఉండనుంది. ఈ నిర్ణయంతో స్విఫ్ట్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. స్విఫ్ట్‌తో పాటు ఇతర బడ్జెట్ ఫ్రెండ్లీ కార్ల ధరలను కూడా కంపెనీ గణనీయంగా తగ్గించింది. మారుతీ సుజుకీ ఆల్టో కే10 మోడల్‌పై రూ. 28,000 నుంచి గరిష్ఠంగా రూ. 53,000 వరకు తగ్గింపు ప్రకటించింది. దీంతో ఆల్టో కే10 ప్రారంభ ధర రూ. 3.87 లక్షలకు దిగివచ్చింది. అదేవిధంగా, ఎస్-ప్రెస్సో మోడల్‌పై కూడా గరిష్ఠంగా రూ. 53,000 వరకు ప్రయోజనం చేకూరుస్తూ, దాని ప్రారంభ ధరను రూ. 3.90 లక్షలుగా నిర్ణయించింది. దేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే కార్లలో ఒకటైన వ్యాగనార్‌పై రూ. 64,000 వరకు, స్టైలిష్ హ్యాచ్‌బ్యాక్ సెలెరియోపై రూ. 63,000 వరకు తగ్గింపులను మారుతీ అందిస్తోంది. ఇక కాంపాక్ట్ సెడాన్ విభాగంలో పాపులర్ అయిన డిజైర్ మోడల్‌పై గరిష్ఠంగా రూ. 87,000 తగ్గింపు అందుబాటులోకి రానుంది. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయడం ద్వారా, మధ్య తరగతి కుటుంబాలకు కార్లను మరింత అందుబాటులోకి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ధరల తగ్గింపుతో మార్కెట్‌లో తమ వాటాను మరింత పటిష్టం చేసుకోవాలని మారుతీ సుజుకీ భావిస్తోంది. మరిన్ని పూర్తి వివరాల కోసం వినియోగదారులు తమ సమీపంలోని మారుతీ సుజుకీ డీలర్‌షిప్‌ను సంప్రదించాలని కంపెనీ సూచించింది.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 178 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని హాస్టల్స్ ను జిల్లా అధికారులు తనిఖీచేయాలని, పనికి నివేదికను అందజేయాలని సూచించారు.

**మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో...**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి నిర్వహించనున్న రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పోషణ మాసం కార్యక్రమం అమలు చేయడం గురించిన వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలలో రోజువారిగా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, జడ్పీ సీఈవో రవి, డీఈఓ వాసంతి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి మాంసం అక్రమ రవాణా

**మహబూబాబాద్ జిల్లా ఆందోళన**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

కొత్తగూడ మండల పరిధిలో వన్యప్రాణి మాంసం అమ్మకాలు పెచ్చరిల్లుతున్నాయి. అటవీ సంపదను, పర్యావరణ సమతుల్యాన్ని రక్షించాల్సిన ఈ ప్రాంతంలో అడవి పందులు, కుందేళ్లు, అడవి కోళ్లు వేటకు గురవుతుండటం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. కొత్తపల్లి నుండి కొత్తగూడకు మాంసాన్ని తరలిస్తున్న సమయంలో అడవి పంది మాంసం మట్టిలో జారి బయటపడటంతో, ఆ రవాణా ప్రయత్నం బహిర్గతమైంది. ఈ ఘటనలో చింత సత్యం ఈదుల పూసపల్లి (మహబూబాబాద్ జిల్లా) అనే వ్యక్తిని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో గత 1 సంవత్సరంలో 28 వన్యప్రాణి వేట, రవాణా కేసులు నమోదు అయ్యాయి. అందులో కొత్తగూడ మండల పరిధిలోనే 9 కేసులు బయటపడ్డాయి. ఈ కేసుల్లో 60% అడవి పంది మాంసం రవాణాకు, 25% కుందేళ్ల వేటకు, 15% అడవి కోళ్ల వేటకు సంబంధించినవి. అటవీశాఖ రికార్డుల ప్రకారం, 2024%-%25లో వన్యప్రాణి రవాణా కేసులు గత సంవత్సరంతో పోల్చితే 18% పెరిగాయి.

**భారత వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం...**

అడవి జంతువుల వేట, మాంసం రవాణా, విక్రయాలకు 7 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. అయినప్పటికీ స్థానిక స్థాయిలో రాజకీయ లాబీ, మాంసం డిమాండ్ కారణంగా ఈ వ్యాపారం రహస్యంగా కొనసాగుతోంది.



**పర్యావరణ నిపుణుల హెచ్చరిక**

అడవి పంది వంటి జంతువులు పంటలను కాపాడడంలో, అడవుల పునరుత్పత్తి సహజ సమతుల్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటి అంతరించిపోవడం వలన పంటలపై మిడతల దాడులు, పంటల నష్టం పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**తక్షణ చర్యల డిమాండ్ కోసం...**

అటవీశాఖ దళాలను పెంచాలి. గ్రామస్థాయి విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి. అక్రమ రవాణా మాఫియాలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాల. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

# స్కాలర్షిప్లు ప్రభుత్వ బిక్ష కాదు.. విద్యార్థుల హక్కు






**ఏబీవీపీ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ వ్యాఖ్యలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద ఆందోళన కార్యక్రమం ఘర్షణాత్మకంగా సాగింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

**ఏబీవీపీ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ వ్యాఖ్యలు**

"విద్యార్థుల కోసం ఉద్దేశించిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు నెలల తరబడి పెండింగ్‌లో పడేసి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోంది. స్కాలర్షిప్ప ప్రభుత్వ బిక్ష కాదు ఇవి విద్యార్థుల హక్కు! బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు పై చదువులు కొనసాగించలేక వెనక్కి తగ్గిపోతున్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తొస్తారా? అదికాక మిగిలిన రోజుల్లో డైవర్షన్ పాలిటిక్స్‌తో మోసగిస్తారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలి. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులను, అధికారులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం" అని హరికృష్ణ తీవ్ర హెచ్చరిక చేశారు.

**విద్యార్థుల ఆందోళన ఉధృతి..**

రోడ్లపై నినాదాలు "ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలి, విద్యార్థుల హక్కులు కాపాడాలి" ప్లకార్డులు ప్రదర్శన "స్కాలర్షిప్‌లు ఆలస్యం విద్యార్థుల భవిష్యత్తు చీకటి" బైఠాయింపు సెకండ్ గేట్ వద్ద భారీగా కూర్చుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఫణీంద్ర, యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ నిమ్మల రాజేష్, చెట్లు సతీశ్, ఆరేపల్లి సుజిత్, హరి చరణ్, బెల్లం కార్తీక్, మెరుగు సాయికుమార్ తదితర విద్యార్థి కార్యకర్తలు పాల్గొని ఆందోళనకు మరింత ఊపు తీసుకొచ్చారు.

**విద్యార్థుల ఆవేదన..**

స్కాలర్షిప్ ఆలస్యమవ్వడంతో మేము హాస్టల్ ఫీజులు, పుస్తకాలు కొనలేక ఇబ్బందులు పడుతున్నాం. మధ్యతరగతి, పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడే ఏకైక ఆధారం ఇది. స్కాలర్షిప్ లేకపోతే పేద విద్యార్థుల కలలు చిద్రమవుతాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను మూసివేయాలి



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలను మూసివేయాలి. ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి. విద్యార్థి నాయకుడు నాగరాజు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం పక్షం నుంచి హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి సుబేదరి ప్రాంతంలో ఉన్న రెవెన్యూ కాలనీ జులై వాడ ప్రాంతంలో పుట్టగొడుగుల్లాగా వివిధ రకాల కొత్త పేర్లతో వెలుస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలను వెంటనే మూసివేయాలని ఈరోజు కలెక్టరేట్లో నిర్వహించినటువంటి ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి నీ కలిసి హనుమకొండ జిల్లాలోని సుబేదరి ప్రాంతంలో ఉన్న జులైవాడ రెవిన్యూ కాలనీ లో పుట్టగొడుగుల్లాగా ప్రైవేటు పాఠశాలలు నెలకొల్పబడి సీబీఎస్ఈ సిలబస్ అని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలను వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలలను వెంటనే మూసివేయాలని చెప్పి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయగా వారు వెంటనే స్పందించి డివో వాసంతి మేడంని పిలిచి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని చెప్పడం జరిగింది వారు కూడా వెంటనే స్పందించి ఏవైతే సుబేదారి పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి జూలైవాడా రెవెన్యూ కాలనీలో ప్రైవేటు పాఠశాలలుగా కొనసాగింపబడుతున్నాయో వాటిపైన వెంటనే చర్యలు చేపడతామని విచారణ చేపట్టి వాటిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు చిత్తలూరి కృష్ణమూర్తి ,రాజశేఖర్, శ్యామ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపచేటు

**విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**టీజీపీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలి**

**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి**

**చేతకాని ప్రభుత్వమా..? అధికారం నీకెందుకు...?**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యా శాఖ మంత్రి నియమించాలి**

**పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల మీద ఉన్న శ్రద్ధ విద్యరంగా సమస్యల మీద ఎందుకు లేదు...**

**బొచ్చు తిరుపతి మాదిగ**

**ఎం.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఈరోజు కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహం నందు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ఎం.ఎస్.ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రలో విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారు..ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుమాలిన చర్య అని బొచ్చు తిరుపతి మాదిగ మాట్లాడడం జరిగింది.. తక్షణమే పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయని యెడల తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలను ముందు మంద కృష్ణ మాదిగ




నాయకత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముకేష్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దూ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ చేయు అధికార ప్రతినిధి మారపల్లి రాణాప్రతాప్ మాదిగ, అడ్డూరి గణేష్ మాదిగ, సూర్య ప్రకాశ్ మాదిగ, పార్థు మాదిగ, కార్తిక్, అజయ్ మాదిగ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మానవ అక్రమ రవాణా.. సమాజానికి ముప్పు!







**"పిల్లలను బాల కార్మికులుగా, భిక్షగాళ్లుగా, అమ్మాయిలను లైంగిక బానిసలుగా మారుస్తున్నారు"**

**ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్**

**హన్మకొండ జిల్లా (ఉనికిచర్ల) జై భీమ్ న్యూస్**

పింగిళి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు జరిగిన కార్యక్రమంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం %-% మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఉదయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గ్రామంలోకి "యాంటీ డ్రగ్ అవేర్నెస్ ర్యాలీ" నిర్వహించి గ్రామస్థులకు నినాదాల ద్వారా మత్తు పదార్థాల హానిని వివరించారు. తరువాత మధ్యాహ్నం జరిగిన ప్రత్యేక ఉపన్యాసంలో ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ %-% "మానవ అక్రమ రవాణా ద్వారా చిన్నారులను బాల కార్మికులుగా, భిక్షగాళ్లుగా తయారు చేస్తున్నారు. ముఖ్యంగా అమ్మాయిలను మాయమాటలతో లేదా బలవంతంగా వ్యభిచారం, లైంగిక బానిసత్వం వైపు నెడుతున్నారు. దీన్ని అరికట్టేందుకు పోలీసులు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కఠినంగా పనిచేస్తున్నాయి. ఆపదలో ఉన్నప్పుడు ప్రజలు టోల్ ఫ్రీ నంబర్లకు తక్షణం కాల్ చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ %-% 1 ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, హెడ్మాస్టర్: శ్రీనివాస్ రావు, పోలీస్ అధికారులు ఎస్ఐ యం. సుధాకర్, ఉమెన్ ఏఎస్ఐ యం. భాగ్యలక్ష్మి, కానిస్టేబుల్ జి. రామారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక అవగాహన, సమాజ సేవా దృక్పథం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని..

**అండర్ 23 అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని..**

**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్రెడ్డి. అక్టోబర్ 16,17,18 తేదీలలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 5 వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కాంపిటీషన్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,రాష్ట్ర అథ్లెటిక్ చైర్మన్ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,జిల్లా క్రీడా శాఖ అధికారి అశోక్ , జాయింట్ సెక్రటరీ సారంగం తదితరులు ఉన్నారు.



# విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి**

**ఎ.ఐ.డి.ఎస్. ఓ,పిడిఎసు ,డీ.ఎస్.ఎ ఆధ్వర్యంలో ములుగు రోడ్డు వద్ద ధర్నా**







**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండలోని ములుగు రోడ్డు జంక్షన్ వద్ద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఏ.ఐ.డీ.ఎస్.ఓ, పి.డి.ఎస్.యూ,డి.ఎస్.ఎ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థుల తో ములుగు రోడ్డు జంక్షన్ వద్దకు ర్యాలీ తీసి ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు మర్రి మహేష్,ఉప్పుల శివ మధు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ పెద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే 8000 వేల కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యా సంస్థలలో హాజరు శాతం ఉండాలని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుంది అన్నారు ఇదే తరుణంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తో చదువుతున్న విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఉన్నత విద్యాసంస్థలు ప్రకటించిన బందుకు మద్దతు తెలియజేస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని మరియు పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ పాకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు రాజ్ కుమార్, అభినయ్, సునీల్, వంశి, రాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి బైక్ యాత్ర

**ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో,సంక్షేమ హాస్టళ్ళ పరిరక్షణ,విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి బైకు యాత్ర ను ఎస్.ఎస్. యూ జెండాను ఊపి ప్రారంభించిన:- ఎల్తూరి సాయికుమార్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు,సంక్షేమ హాస్టళ్లు మరియు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అనేకమైనటువంటి సమస్యలు నెలకొన్న సందర్భంగా ఈరోజు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి బైకు యాత్ర అనే పేరిట హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలలు ప్రతి ఒక్కటి తిరిగి ఆ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలి అనే ఒక సంకల్పంతోటి ఈరోజు యాత్రను ప్రారంభించుకోవడం జరిగింది. సంక్షేమ హాస్టల్లో మరియు సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనము, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆ ఒక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా ఈ యాత్రను సెప్టెంబర్ 15నుంచి 20 వ తేదీ వరకు కొనసాగించడం జరుగుతోంది కావున విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క విద్యార్థి బైకు యాత్రను విజయవంతం చేయగలరని హనుమకొండ జిల్లా కమిటీ తరపున కోరడం జరుగుతుంది. అదేవిధంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో గజవెల్లి శ్రావణ్, చెట్టుపల్లి శివకుమార్, శ్రీకాంత్,దేవరాజు, కార్తీక్, నాగరాజు, శ్రీనాథ్, అనిల్, సిద్ధార్థ్, దేవరాజ్, మున్నా,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచేవరకు పోరాటం కొనసాగుతుంది!




**హసన్‌పర్తి తహసిల్దార్ కార్యాలయం ముట్టడి.. వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**

**హన్మకొండ జిల్లా(హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పిఎస్), చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి (సీపీహెచ్ పిఎస్), ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హసన్‌పర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని ఈరోజు వేలాది మంది వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు ముట్టడించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుకూరి సోమన్న మాదిగ (హనుమకొండ జిల్లా ఇంచార్జి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు) మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ?6000, చేయూత పెన్షన్ దారులకు ?4000 పెన్షన్ పెంపు వెంటనే అమలు చేయాలి. ఇరవై నెలలు గడిచినా ఒక్క మాట కూడా ప్రస్తావించకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను, కొత్తగా దరఖాస్తు చేసిన 10 లక్షల మందిని మోసం చేశారు. హామీలు నిలబెట్టని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కాదు. పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదు" అని హెచ్చరించారు. 20వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల ముందు నిరవధిక దీక్షలు ప్రారంభమవుతాయి. పెన్షన్లు పెంచకపోతే, 55 లక్షల మంది పెన్షన్దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క పెన్షన్దారు కూడా ఓటు వేయరు. తరువాత ఆందోళనకారులు తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి పవన్ మాదిగ హసన్‌పర్తి మండల ఇంచార్జి, రాజారపు బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కో- ఇంచార్జి పోలేపాక ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు, వికలాంగుల సమితి దామోదర్ గౌడ్ మండల కన్వీనర్, దామెర భాగ్యలక్ష్మి ఒంటరి మహిళల సంఘం మండల అధ్యక్షురాలు స్వరూప వితంతు శ్రీనివాసాచారి, తోపేల స్వరూప, సుంచు మల్లయ్య వికలాంగుల సంఘం ఆనంద్ మాదిగ, కుక్కమూడి మొగిలి మాదిగ, బొక్క సాంబరాజు మాదిగ, మంద వీరస్వామి మాదిగ, నమిల్ల సూర్యం, విజయ్, మట్టెడ వెంకట్ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల మరణాలతోనైనా ప్రభుత్వం చలించాలి

**పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం ఆవేదన సంతాప సభలో కన్నీటి పర్యవసానం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



చాలీచాలని జీతాలు, ఉద్యోగ భద్రత లేకుండా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల మరణాలు చూసైనా ప్రభుత్వం చలించాలి" అని కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు విజ్ఞప్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం ముందు జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం హిస్టరీ విభాగానికి చెందిన రమేష్, కాకతీయ విశ్వవిద్యాలయం జూలాజీ విభాగానికి చెందిన తిరుపతి హార్ట్ అటాక్‌తో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనను ప్రస్తావించారు.

**డాక్టర్ రాంబాబు విమర్శలు..**

రాష్ట్రం ఏర్పడిన తరువాత పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు మరింత పెరిగాయని అన్నారు. ఒక దశాబ్దంగా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల, చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఎంత దురదృష్టకరమో, పార్ట్‌టైం అధ్యాపకుల మరణాలు కూడా అంతే హృదయ విదారకమని వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి మమ్మల్ని వినడానికి కూడా అవకాశం ఇవ్వటం లేదు అంటూ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఈ సంతాప సభలో ప్రధాన కార్యదర్శి నరేందర్ నాయక్, డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ బాలు, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణ సుమంత్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కే.వి.ఎస్. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**విశ్వవిద్యాలయం తరఫున నివాళి..**

పార్ట్‌టైం అధ్యాపకుల అభ్యర్థన మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, మరణించిన అధ్యాపకులకు శ్రద్ధాంజలి ఘటించారు. పార్ట్‌టైం అధ్యాపకులకు తగిన జీతభత్యాలు, ఉద్యోగ భద్రత ఇవ్వకపోతే ఇలాంటి మరణాలు ఆగవు" అని సంఘం స్పష్టం చేసింది.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యూ ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో



పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న జిల్లాస్థాయి నేషనల్ సైన్స్ సెమినార్

**"క్వాంటాం ఏజ్ బిగిన్స్ పోటెన్షల్స్ అండ్ ఛాలెంజస్" అంశంపై పోటీ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం, బెంగళూరు ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సైన్స్ సెమినార్ 2025లో భాగంగా, హనుమకొండ జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌ను ఈ నెల 17న ఉదయం 9:30 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి ప్రకటించారు. ఈ కార్యక్రమం హనుమకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, లస్కర్ బజార్ ప్రాంగణంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జరుగనుంది.

**ముఖ్యాంశాలు:**

అర్హత: 8వ నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు

మొదటి రౌండ్: "క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్స్ అండ్ ఛాలెంజెస్" అంశంపై వ్రాత పరీక్ష

పరీక్ష విధానం: ఆన్లైన్, కాబట్టి విద్యార్థులు లేదా గైడ్ టీచర్లు తమ మొబైల్ ఫోన్ వెంట తీసుకురావాలి

ఎంపిక: ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రతి మండలం నుంచి ఒకరు సెమినార్‌కు ఎంపిక అవుతారు

**సెమినార్ ప్రజెంటేషన్ విధానం..**

ప్రదర్శన సమయం: 6 నిమిషాలు

ప్రశ్నోత్తరాల సమయం: 2 నిమిషాలు

ప్రదర్శన సాధనాలు... గరిష్టంగా 5 చార్టులు లేదా 5 స్లైడ్లతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తీసుకురావచ్చు

**జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి**

సెప్టెంబర్ 18న హైదరాబాద్‌లోని ఎస్ ఎస్ సి ఈ ఆర్ టిలో జరిగే రాష్ట్రస్థాయి సెమినార్‌లో పాల్గొనే అర్హత పొందుతారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి విద్యార్థులను విస్తృతంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించవలసిందిగా కోరారు.

# కే.యూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఈరోజు మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ కాకతీయ యూనివర్సిటీ సెమినారాల్లో ఇంజనీర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. బిక్షాలు అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి. కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం పురస్కరించుకొని జాతీయ ఇంజనీర్స్ డే జరుపుకుంటామని, ఇందులో భాగంగా కళాశాల విద్యార్థినిలు ప్రతీ ఇంజనీరింగ్ విభాగం ఒకదానికొకటి అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని, ఏ గ్రూపులో చదివిన అవకాశాలు అందిపుచ్చుకొని సమాజంలో ముందు వరుసలో ఉండాలని, ముఖ్యంగా అమ్మాయిలు ఆర్థిక స్వాతంత్రం ఉండాలంటే కచ్చితంగా ఉన్నత స్థానంలో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య యొక్క చేసిన సేవలు ఈ దేశానికి మన రాష్ట్రానికి ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఆయన యొక్క అడుగుజాడల్లో మనం అందరం నడవాలని, వారి యొక్క ఆశయాలను ముందుకు నడిపించడంలో అమ్మాయిలు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి గొప్ప గొప్ప పదవులను, ఉద్యోగాలను అధిరోహించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కళాశాల నుండి ఇ.ఇ.ఇ విభాగంలో 2021 బ్యాచ్ విద్యార్థిని అనూషను సన్మానించారు. అనూష 2025 లో ఉద్యోగం సంపాదించి అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ విభాగంలో యాదాద్రి పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి , ఈ ప్రోగ్రాం కన్వీనర్ తూర్పాటి వెంకటేష్, కళాశాల అధ్యాపకులు సాయి తరుణ్, శ్రీనివాస్, కిరణ్ కుమార్ ,వాణిశ్రీ, యశస్విని ,వైష్ణవి, దీప్తి, రచన జోష్ణ అనూష, కళాశాల సూపర్డెంట్ బానోతు వీరు నాయక్ కళాశాల విద్యార్థులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి






**ఈ నెల 21న చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా లయన్స్ జిల్లా ఉపాధ్యాయ దినోత్సవం




**"ఉపాధ్యాయులను సత్కరించడం లయన్స్ సాంప్రదాయం" జిల్లా గవర్నర్ డా. చంద్రశేఖర్ ఆర్య**
**"గురుదేవులు సదా స్మరణీయులు" ఎస్.ఆర్. చైర్మన్ డా. వరదా రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండలోని కే.ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్ వేదికగా లయన్స్ ఇంటర్నేషనల్ 320-ఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ దినోత్సవం భక్తి భావప్రధానంగా, నేత్రపర్వంగా జరిగింది.

**100 మంది ఉపాధ్యాయులకు అపూర్వ సత్కారం..**

ఈ వేడుకలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 100 మంది ప్రముఖ ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ ద్వారా ఘన సత్కారం పొందారు. 214 దేశాల్లో విస్తరించిన లయన్స్ సేవా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయులను గౌరవించడం తమ సాంప్రదాయమని జిల్లా గవర్నర్ డా. చంద్రశేఖర్ ఆర్య తెలిపారు.

**వక్తల విశేష వ్యాఖ్యలు..**

**డా. ఏ. వరదా రెడ్డి (ఎస్.ఆర్. యూనివర్సిటీస్ చైర్మన్)**

"సమాజంలోని అన్ని వృత్తులను ప్రభావితం చేసేది ఉపాధ్యాయ వృత్తే. ఎవరు ఏ వృత్తిలో ఉన్నా, వారి వెనుక గురువులే నిలుస్తారు. చదువు చెప్పిన గురువులను స్మరించుకోవడం మన కనీస ధర్మం."

**డా. చంద్రశేఖర్ ఆర్య (జిల్లా గవర్నర్)**

"ఉపాధ్యాయ దినోత్సవం అంటే కేవలం కార్యక్రమం కాదు, అది కృతజ్ఞతా సాంప్రదాయం. ఉత్తములను గుర్తించి సత్కరించడం లయన్స్ ప్రత్యేకత."

**పొట్లపల్లి శ్రీనివాసరావు (జిల్లా ముఖ్య సలహాదారుడు)**

"ప్రభుత్వ పాఠశాలలో లక్ష్మయ్య సార్ మార్గదర్శకత్వం మా జీవితాన్ని తీర్చిదిద్దింది. గురువు ప్రభావం జీవితాంతం నిలుస్తుంది."

**నరహరి సుధాకర్ రెడ్డి (మొదటి ఉపజిల్లా గవర్నర్)**

సత్కారం అనేది మరింత ఉత్సాహానికి నాంది కావాలి. విద్యార్థులను తీర్చిదిద్దే కృషిలో ఉపాధ్యాయులు మరింతగా రాణించాలని కోరుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్లు కన్నా పరశురాములు, తమ్మెర లక్ష్మీనర్సింహారావు, డా. కె. సుధాకర్ రెడ్డిలు పాల్గొని సత్కరింపబడిన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే జి.ఎస్.టి. కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, డా. గాండ్ల సురేష్ కుమార్, చల్లా రఘునాథరెడ్డి, టి. వెంకట్ రెడ్డి, కానుగంటి సుభాష్, వేలూరి శారద, కటంగూరి రామ్‌గోపాల్ రెడ్డి తదితర లయన్స్ ప్రముఖులు హాజరై వేడుకను విజయవంతం చేశారు.



# ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణ, ఆచరణాత్మక అభ్యాసంపై దృష్టి పెట్టాలి

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కే.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (కో.ఎడ్యుకేషన్) లో ఇంజనీర్స్ డే జరుపుకున్నారు. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలోని కే.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, భారతరత్న ఎం. విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విచేసి భారతరత్న ఎం. విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అయన స్ఫూర్తి నేటి ఇంజనీరింగ్ విద్యార్థులు కలిగి ఉండాలి అన్నారు, ప్రతి కుల పరిస్థితిలు, వనరలు లేమి లో కుడా ఎన్నో అద్భుత నిర్మాణాలు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేశారు అన్నారు, ఇప్పటి కి అవి గొప్పగా నిలిచాయి అన్నారు. టీ.జీ.ఎన్పీ.డీ.సీ.ల్. మాజీ డైరెక్టర్ పి. సంధ్యా రాణి గౌరవ అతిదిగా విచేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సీ.ఎస్.ఈ విభాగం: పూర్వ విద్యార్థులు అఖిల్ రెడ్డి కర్రా, అనలిటిక్స్ లీడ్, అవిరా డిజిటల్, అరవింద్ వల్లెంగుల, టీ.సీ.ఎస్ టీమ్ లీడ్, విద్యార్థులతో సంభాషించారు. ఈ.సి.ఈ విభాగం: పూర్వ విద్యార్థులు ఎస్. కార్తీక్ మిత్ర, కృతానంద మూర్తి. కే, ఐశ్వర్య, ఎం.డి. మునవర్, పి. సుశ్రుత్ కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్: పూర్వ విద్యార్థులు రామకృష్ణ (2022, ఎన్.ఎల్. పి ఇంజనీర్) ఆసిఫ్ బాబా (2021, ఎగ్జిక్యూషన్ ఇంజనీర్, మేఘ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్) ఆన్‌లైన్ సెషన్‌లను నిర్వహించారు. సివిల్ ఇంజనీరింగ్: పూర్వ విద్యార్థులు శ్రీ టి. సాయిరామ్ (ఎ.ఈ.ఈ), ఎండీ. ఆసిఫ్ అలీ (ఎ.ఈ.ఈ, 2013, 2014 బ్యాచ్) కెరీర్ మార్గదర్శకత్వాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో



విద్యార్థులు, అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ తన ముగింపు సందేశంలో ఇంజనీరింగ్ విలువలను నిలబెట్టడానికి పరిశోధన, ఆవిష్కరణ, ఆచరణాత్మక అభ్యాసంపై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల పాత్ర ప్రత్యేకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజనీరింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల కృషి ఎనలేనిదన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని, ఆశయాలను, చేసిన సేవలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మోక్షగుండం జయంతి సందర్భంగా విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు హాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించి రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి శ్రీనివాసరావు, టిజిఓ స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి ఇజ్జగిరి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాకు ఉత్తమ సేవలందించిన రిటైర్డ్ ఇంజనీర్లను సన్మానించారు.

## 17న ప్రజాపాలన వేడుకలకు ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయాలి






**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. అజాం జాహి గ్రౌండ్స్‌లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీ అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారికేడింగ్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారరాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి





**పోలీసుల అరెస్టు, తోపులాట**
**మంత్రి ఇంటి ఎదుట మూడు గంటల పాటు మహా ధర్నా**
**ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి**
**సి.ఐ.టి.యు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని ఎఫ్.ఆర్.ఎస్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లు 18 వేల రూపాయల వేతనం అంగన్వాడీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సి.ఐ.టి.యు రాష్ట్ర కమిటీ మంత్రుల ఇంటిముందు ధర్నాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా వందలాదిమంది అంగన్వాడీలు రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా మంత్రి సురేఖ బయలుదేరారు. దీనిని పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటూ అరెస్టులు చేస్తూ వ్యాన్లో ఎక్కించి సుబేదారి, హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ, పోలీస్ స్టేషన్ లకు తరలించారు. అయినా కూడా వందలాదిమంది అంగన్వాడి ఉద్యోగులు రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీకేడ్లను తోచుకుంటూ మంత్రి కొండ సురేఖ ఇంటి ముందు చేరుకున్నారు. పోలీసులకి సి.ఐ.టి.యు నాయకులకి అంగన్వాడీలకు మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదము తోపులాట జరిగింది. మంత్రి ఇంటి ముందు బైఠాయించిన అంగన్వాడీలు అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని వృద్ధ ఎత్తిన ఆందోళన చేయడంతో సుబేదారి సీ.ఐ రంజిత్ కుమార్ అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ప్రీ ప్రైమరీ స్కూలను రద్దు చేయాలి, ఐ.సి.డి.ఎస్ ద్వారానే పి.ఎం శ్రీవిద్యను నిర్వహించాలి, పోలీసుల దౌర్జన్యం నశించాలి, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీ.ఐ.టీ.యూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐ.సి.డి.ఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ను మొత్తం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు అందులో భాగంగానే ప్రీ ప్రైమరీ పీ.ఎం శ్రీవిద్య పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖను అప్పగిస్తూ నిర్ణయం చేసిందని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యం అంగన్వాడి కేంద్రాల్లోని నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని అదనపు వేతనం చెల్లించాలని రమేష్ డిమాండ్ చేశారు. అంగన్వాడి సేవలకు తప్పనిసరి చేసిన ఫేస్ క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని, ఎఫ్.ఆర్.ఎస్ విధానం వల్ల అంగన్వాడీ టీచర్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్స్ పనిచేయడం లేదని అనేక ఆంక్షలు వల్ల ఫేస్ క్యాప్చర్ రావట్లేదని ఎఫ్.అర్.ఎస్ కు పోషకాహారానికి లింకు పెట్టడం వల్ల చాలామంది పేదలు నష్టపోతున్నారని తక్షణమే ఈ విధానం రద్దుచేసి ఫై.జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్స్ ఇవ్వాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య అంగన్వాడి ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంవత్సరం సృష్టించి అంగన్వాడీల్లో భయాందోళనలు సృష్టిస్తుందని ఆయన మండిపడ్డారు అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని 13 నెలల క్రిందట రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వకపోవడం సరైనది కాదని తక్షణమే రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు బెనిఫిట్స్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు అంగన్వాడీలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల వేతనం సౌకర్యం అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జనగామ జిల్లా కార్యదర్శిసుంచు విజేందర్ ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి,అంగన్వాడి యూనియన్ నాయకులు వీరగోని నిర్మల, శోభారాణి, రాజేశ్వరి, రమాదేవి,కే జమున, హైమావతి, నిడిగొండ రజిత, సులోచన అనిత, ఉమాదేవి, ఎండి మైముదా , అంజుమ్, శారద లతో పాటు వందలాదిమంది అంగన్వాడీలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

## మౌళిక సమస్యల పరిష్కారం కై ఎమ్మెల్యేను కలిసిన దత్తాత్రేయ కాలనీవాసులు



జై భీమ్ న్యూస్ హన్మకొండ

సోమవారం ఉదయం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు నివాసంలో దత్తాత్రేయ కాలనీ (అంబాల రోడ్డు) కాలనీ వాసులు తమ కాలనీ మౌలిక సమస్యల గురించి ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం ఇచ్చినారు. తమ కాలనీలో త్రాగునీటి కోసం మిషన్ భగీరథ పైప్ లైన్ వేయ్యలని, కాలనీలో అంతర్గత సి.సి రోడ్లు వేయాలని స్థానిక వర్దన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ని కోరారు. వారి అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినారని వారు తెలిపారు. వీసం విజేందర్ రెడ్డి( కాలనీ ప్రెసిడెంట్), జయప్రకాష్ రావు (జనరల్ సెక్రెటరీ), శ్రీనివాసరావు, లక్ష్మణ్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే ని కలిశారు.

## పింగిలి కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు !ప్రిన్సిపాల్, ప్రొఫెసర్. బి. చంద్రమౌళి




జై భీమ్ న్యూస్ హన్మకొండ

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పి.జి కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును సెప్టెంబర్ నెలలోనూ 17, 18 వ తేదీలో నిర్వహించడం జరుగుతుందని, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్.బి. చంద్రమౌళి పేర్కొనడం జరిగింది .ఈ జాతీయ సదస్సు అనేది వాణిజ్యం మరియు నిర్వహణ రంగంలో రూపురేఖలను పునర్నిర్మించడంలో కృత్రిమ మేధాశక్తి యొక్క పాత్ర ఎవిధమిగా ఉండబోతుందో తెల్సుకోవడానికి ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ సదస్సు ఆర్థిక రంగంలో, మానవ వనరుల నిర్వహణలో, ఆర్థిక నివేదికల విశ్లేషణలో ఏ విధమైన ప్రభావం చూపుతుందో తెల్సుకోవడానికి, ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, సదస్సు కన్వీనర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి తెలియ చేయడం జరిగింది. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా వాణిజ్యం, నిర్వహణ రంగంలో కృత్రిమ మేధస్సు ఉపయోగించడం వల్ల ఉండే అవకాశాలు, సమస్యలను నిష్ణాతుల అయినా ఆచార్యులతో చర్చించి విదానపరమైన నిర్ణయాలు తిసుకోవడం జరుగుతుందని కన్వీనర్ పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు ,అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ వాణిజ్యం శాస్త్ర విభాగం అధిపతి సారంగపాణి, అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ సుమలత, సమత ,సురేష్ , కళాశాలలోని వివిధ అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జై భీమ్ న్యూస్ వరంగల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సీకి సంబంధించి సెంటర్ను, అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్రనగర్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు.ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను డీఈవో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, అసిస్టెంట్ ఎక్జామ్ కంట్రోలర్ అరుణ, డీఎం హెచ్వో డాక్టర్ సాంబశివరావు, పోస్టాఫీస్ సూపరింటెండెంట్, పోలీసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సీకి సంబంధించి




సెంటర్ను, అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్రనగర్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను డీఈవో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, అసిస్టెంట్ ఎక్జామ్ కంట్రోలర్ అరుణ, డీఎం హెచ్వో డాక్టర్ సాంబశివరావు, పోస్టాఫీస్ సూపరింటెండెంట్, పోలీసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్**
**రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం**
**కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్**
**రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్**
**జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 15 :

రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల ఫీజుల కోసం లేని డబ్బులు, కమీషన్లు, కాంట్రాక్టులకు మాత్రం ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులను చెల్లించామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మూడు వేల కోట్ల రూపాయలను కూడా చెల్లించామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబ్బులు లేవన్న సాకుతో పెండింగ్ బకాయిలను ఇవ్వడం లేదని విమర్శించారు. డబ్బులన్నీ ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకే ఖర్చువుతున్నాయి, రీయింబర్స్మెంట్‌కు ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కాలేజీల బంద్‌ను ఆపి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరత, సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణమన్నారు కేటీఆర్. రైతుల కోసం కేటాయించిన యూరియాను కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఒక లారీ లోడ్ యూరియాను ఎత్తుకుపోవడం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల దోపిడికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక గన్‌మ్యాన్ లారీ లోడ్ యూరియా ఎత్తుకుపోతే ఇక కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎంత దోచుకుంటున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్యలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేసీఆర్ కొనసాగించారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కేసీఆర్ పేరు ఉందన్న ఏకైక కారణంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు అన్నింటినీ ఆపేశారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుతింటున్నారని మండిపడ్డారు. అప్పులు చేయకుండా ఆదాయం పెంచి పాలన చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నిర్వాకంతో ఊర్లలో అత్తా, కోడళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలైనయన్నారు. హైదరాబాద్‌లో పట్టపగలే దోపిడీలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలి కాని ఉపఎన్నికల ప్రచారంలో తిరగొద్దన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్, గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. తెలంగాణ దివాలా తీసింది, ఎయిడ్స్ పేషెంట్, క్యాన్సర్ పేషెంట్ అంటూ రేవంత్ రెడ్డి రాష్ట్రం పరువు తీస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉన్న మాగంటి గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకున్న కేటీఆర్, తామంతా కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు. జీవో నెంబర్ 58, 59 కింద లక్ష మందికి కేసీఆర్ పట్టాలిచ్చారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల మంది ఇళ్లను కూలగొట్టిందని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినందుకు, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గోస పెడుతున్నందుకు, హైదరాబాద్‌ను ఆగం చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని టీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ఘన విజయం సాధించి మాగంటి గోపీనాథ్‌కు నివాళి అర్పించాలని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఆక్రమణలను తొలగించండి





### హైడ్రా ప్రజావాణికి 26 ఫిర్యాదులు

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

వర్షాలు ముంచెత్తుతున్న వేళ నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక చెరువు నుంచి మరో చెరువుకు ఉన్న నాలాలు కబ్జాకు గురి అవ్వడంతో పాటు.. వరద కాలువలన్నీ ఎక్కడో ఒక దగ్గర ఆక్రమణలకు గురై వరద నీరు తమ నివాసాలను ముంచెత్తుతోందని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉంది.. నాలా ఎంత వెడల్పులో ఉంటే సరిపోతుంది అనే విషయాన్ని అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు.. సర్వే నంబరు ఒకటి చూపించి మరో చోట ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని, పార్కులు, ప్రజావసరాలకు ఆద్దేశించిన స్థలాలు కబ్జా చేస్తున్నారంటూ పలువురు ఫిర్యాదులందజేశారు. ఇలా హైడ్రా ప్రజావాణికి సోమవారం వచ్చిన 26 ఫిర్యాదుల్లో ఎక్కువ నాలాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైనే ఉన్నాయి. ఫిర్యాదులను హైడ్రా అదనపు కమిషనర్ ఎన్.అశోక్ కుమార్ పరిశీలించి సబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా..**

కూకట్‌పల్లి మున్సిపాలిటీ, హైదర్‌నగర్ డివిజన్ రామ్‌నరేష్ నగర్‌కాలనీ వరద నీటి కాలువ ద్వారా వర్షపు నీరు సాఫీగా అలీతలాబ్ చెరువులోకి చేరుతుండేది. కాని ఈ నాలా ఎక్కడికక్కడ కబ్జాకు గురి అవ్వడంతో చుట్టుపక్కల ఉన్న నివాసాలను ముంచెత్తుతోందని రామ్‌నరేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ ఆసోసియేషన్ హైడ్రాకు ఫిర్యాదు చేసింది. కుండపోత వర్షాల వేళ ఉన్న నాలాలు సరిపోని పరిస్థితి ఉంటే.. అవి కూడా కబ్జా అవ్వడం బాధాకరమని.. ప్రభుత్వం సరైన విధానంతో ఆక్రమణలను తొలగించాలని అసోషియేషన్ ప్రతినిధులు కోరారు.

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం రేణుక యెల్లమ్మ కాలనీలో 1600ల గజాల పార్కు స్థలంతో పాటు.. ప్రజావసరాలకు ఉద్దేశించిన 800 గజాల స్థలం కబ్జాకుగురి అవుతోందని.. స్థానికంగా అధికారులకు పిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని.. హైడ్రా అధికారులు జోక్యం చేసుకుని ఆ స్థలాలను కాపాడాలని ఆ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హైడ్రాకు పిర్యాదు చేశారు.

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలం మూసాపేటలోని అంజయ్యనగర్‌లో ఉన్న పార్కును కాపాడినందుకు హైడ్రాకు అక్కడి నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఈ పార్కు అభివృద్ధికి రూ. 50 లక్షలు జీ.హెచ్. ఎంసీ కేటాయించడం.. పనులు చేపడితే కొంతమంది అడ్డుకోవడం జరిగింది. దీంతో పనులు ఆపేసి అలాగే వెళ్లిపోయిన జీ.హెచ్.ఎం.సీ అధికారులు. ఇప్పుడు కబ్జాలు తొలగినా పార్కు అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమని ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ప్రకటించిన రూ. 50 లక్షల కోసం మళ్లీ ప్రతిపాదనలు పంపామని జీ.హెచ్. ఎం.సీ స్థానిక అధికారులు కాలయాపన చేస్తున్నారని.. దీంతో పార్కు ఉండి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు.

ఉప్పల్ మండలం బండ్లగూడ నాగోల్ సర్వే నంబరు 36/6 లో ఉన్న ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతోందని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 35/5 ను చూపించి అనుమతులు తెచ్చుకుని 36/6 లోని 3 ఎకరాల ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక అధికారులకు ఈ విషయం తెలిసినా చర్యలు తీసుకోవడంలేదని వాపోయారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి హైడ్రా చర్యలు తీసుకోవాలని సూచించారు.




## హృదయాలను హత్తుకునే ‘సఖిరే..’

శివ కందుకూరి హీరోగా ‘చాయ్ వాలా’ చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ తొలి పాటను విడుదల చేశారు. ‘సఖిరే..’ అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ హృదయాలను హత్తుకుంటోంది. క్యాచీ ట్యూన్‌తో మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్.విహారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. సురేశ్ బనిశెట్టి రాసిన ఈ పాటను కపిల్ కపిలన్ పాడారు. ప్రేయసిపై గుండెలనిండా స్వచ్ఛమైన ప్రేమను నింపుకున్న హీరో తన భావాలను అందంగా ఈ పాట రూపంలో వ్యక్తం చేస్తున్నారు. హీరో శివ కందుకూరి స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్ తేజు అశ్విని బ్యూటీతో చూపులు తిప్పుకోనీయటం లేదు.

## దిన దిన గండంగా ఉంది: అనంత్ శ్రీరామ్

తెలుగు పాటకి కొత్త సొగసులు దిద్దిన పాటల రచయితగా అనంత్ శ్రీరామ్ కనిపిస్తారు. కొన్ని పాటలలో ఆయన చేసిన పద ప్రయోగాలు గొప్పగా అనిపిస్తాయి. అలాంటి అనంత్ శ్రీరామ్ తాజాగా ‘హిట్ టీవీ’వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. “నేను ఇండస్ట్రీకి వచ్చి అప్పుడప్పుడు కొన్ని మంచి పాటలు రాస్తున్నప్పటికీ, దర్శక నిర్మాతలకు నాపై నమ్మకం కలగడానికి ఆరేళ్లు పట్టింది. లవ్ సాంగ్స్ తో పాటు, మాస్ సాంగ్స్ కూడా వరుస హిట్లు ఇచ్చాను” అని అన్నారు. “అయితే అందరూ లవ్ సాంగ్స్ బాగా రాయగలడు అనే ముద్రవేసి అవి మాత్రమే రాయించేవారు. దాంతో కొంతకాలం పాటు లవ్ సాంగ్స్ రాయడం ఆపేసి, మాస్ సాంగ్స్ మాత్రమే రాస్తూ వెళ్లవలసి వచ్చింది. 1500 పాటలు రాసిన తరువాత .. 19 ఏళ్ల కెరియర్ నడిచాక ఇప్పుడు నేను అనుకున్న స్థాయికి వచ్చానని అనుకుంటున్నాను. ఒక మంచి పాట రావాలంటే .. కొత్త పదాలు పడాలంటే అందుకు తగిన సాహిత్య పరిజ్ఞానం దర్శకుడికి కూడా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది” అని చెప్పారు. “ఇండస్ట్రీకి వచ్చి హీరోగా .. దర్శకుడిగా .. డీఓపీగా ట్రై చేసి విఫలమైన వాళ్లు కూడా పాటలు రాసేద్దామని అనుకునే పరిస్థితి వచ్చింది. అందరికి తెలిసిన కొన్ని పదాల పరిధిలోనే అనేక భావాలను బయటకి తీసుకురావలసి వస్తోంది. నిజం చెప్పాలంటే పాటల రచయిత పరిస్థితి దినదిన గండంగా ఉంది. పాటలు రాయాలని అనుకునేవాళ్లు తక్కువ .. అలా అనుకుని పాటల రచయితలు అయ్యేవాళ్లు తక్కువ కాబట్టి ఇంకా మా మనుగడ కొనసాగుతోంది” అని చెప్పారు.



# కాళేశ్వరం పురోహితుడి ఆత్మహత్యయత్నం కలకలం

### గోదావరి నది పూజలపై వివాదం పెట్రోల్ బాటిల్స్‌తో వాటర్ ట్యాంక్ పైకి ఎక్కిన పూజారి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

కాళేశ్వరం గ్రామంలో గోదావరి తీరాన పూజల నిర్వహణ విషయంలో తలెత్తిన వివాదం కలకలం రేపింది. సంఘం నాయకుల అభ్యంతరాలకు మనస్తాపానికి గురైన ముమ్మడి రాకేష్ చారి అనే పూజారి రెండు పెట్రోల్ బాటిల్స్‌తో వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్య యత్నానికి పాల్పడడం స్థానికంగా పెద్ద సంచలనం సృష్టించింది.

**ఘటన వివరాలు..**

రాకేష్ చారి ప్రతిరోజు గోదావరి నదిలో హస్తికల, పిండప్రదాన పూజలు నిర్వహిస్తుంటారు. ఆదివారం పురోహితుల సంఘం నాయకులు, ఇద్దరు పురోహితులకు కొద్ది రోజుల పాటు పూజలు చేయవద్దని హెచ్చరించారు. దీనికి కారణం ఏమిటని అడిగిన రాకేష్‌చారికి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో సోమవారం యధావిధిగా పూజలు చేసేందుకు నదీ తీరానికి వెళ్లారు. అక్కడ మరోసారి అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. తీవ్ర మనస్తాపానికి లోనైన రాకేష్ చారి, రెండు పెట్రోల్ బాటిల్స్ పట్టుకుని సమీపంలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ప్రాణాలు తీసుకోవాలని ప్రయత్నించారు.

**పోలీసుల రాక.. ఉద్రిక్తత కొనసాగింపు..**

సమాచారం అందుకున్న కాళేశ్వరం ఎస్సై దళంతో అక్కడికి చేరుకుని రాకేష్ చారిని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఆయన రెండు గంటల పాటు ట్యాంక్ పైనే ఉండి కిందికి దిగడానికి నిరాకరించారు.

**పరిష్కారం ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు..**

స్థానికులు, పోలీసులు తీవ్రంగా ఒత్తిడి తెచ్చిన తర్వాత చివరికి బ్రాహ్మణ సంఘం నాయకులు మధ్యవర్తిత్వం చేశారు. “రేపటి నుండి యథావిధిగా గోదావరి నదిలో పూజలు కొనసాగించవచ్చు” అని హామీ ఇవ్వడంతో రాకేష్ చారి కిందికి దిగి వచ్చారు. ఈ పరిణామంతో అక్కడ ఉన్న ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.

**స్పందనలు..**

గ్రామస్థులు: “ఇలాంటి విషయాలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి, ప్రాణాలకు హాని కలిగే నిర్ణయాలు తీసుకోరాదు” అని అభిప్రాయపడ్డారు. స్థానిక పోలీసులు: “మతపరమైన కార్యక్రమాలపై విభేదాలు ఉంటే, పోలీసుల సహాయాన్ని తీసుకోవాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు” అని హెచ్చరించారు.

# నటి కాకపోతే.. స్టైలిస్ట్ లేదా మోడల్ అయ్యేదాన్ని

కెరీర్ ఆరంభమే మహానటి లాంటి బయోపిక్ చిత్రంలో లెజెండరీ సావిత్రి పాత్ర లో అద్భుతంగా నటించి మెప్పించిన కీర్తి సురేశ్‌కి జాతీయ ఉత్తమ నటి అవార్డు దక్కింది. ఆ తర్వాత టాలీవుడ్‌లో యువహీరోల సరసన నటిస్తూనే, అగ్ర హీరోల సినిమాల్లోనూ అవకాశం అందుకుంది. చూస్తుండగానే దశాబ్ధం కెరీర్ రన్ పూర్తి చేసింది. పన్నెండేళ్లుగా ఈ బ్యూటీ సినీరంగంలో కథానాయికగా రాణించడం అంటే అంత సులువు కాదు. కానీ కీర్తి ఉత్తమ నటిగా నిరూపించుకుంటూ కెరీర్‌ని ముందుకు నడిపిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి మాట్లాడుతూ.. ‘ఒకవేళ నేను నటి అవ్వకపోతే కనీసం స్టైలిష్ట్ లేదా మోడల్ అయ్యేది. అయితే మా అమ్మ మేనక బాటలోనే నటి అయ్యాను. మా తల్లిదండ్రుల నుంచి కళ అబ్బింది’ అని అన్నారు.

